ఉదయం ...

304465

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
బుధవారం
15-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 43
పుటలు : 4
వెల : 18 పైసలు

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

అందమైన వజ్రములు
ద్వి గుణీకృతమైన ఆనంద మిచ్చే బహుమతి...
అది మంచిదై వుండాలి
పైగా మీచే ఎన్నుకోబడింది
శ్రేష్ఠమైన వజ్రములకు పేరు పొందిన
జా పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రత్నపు వర్తకులు, విజయవాడ-3.

రైల్వే సిబ్బంది కార్యాచరణ సంఘం సభ్యులలో అధిక సంఖ్యాకుల అరెస్టు

న్యూఢిల్లీ, మే 14 : రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయ సంఘం కార్యాచరణ సంఘం సభ్యులయిన శ్రీమతి పార్వతీకృష్ణన్, శ్రీ శ్రీకృష్ణలను నేడు అరెస్టు చేయడంతో కార్యాచరణ సంఘంలోని అధిక సంఖ్యాకులను— (మొత్తం సభ్యులు 13 మంది) అరెస్టు చేసి జైల్లుంచారు.

అఖిలభారత రైల్వే సిబ్బంది సమాఖ్యకు చెందిన శ్రీయుతులు జార్జి ఫెర్నాండెజ్, జె. పి. చౌబ్, డి. డి. వాసిష్ఠ, అఖిలభారత లోకోరన్నింగ్ సిబ్బంది సంఘానికి చెందిన శ్రీయుతులు ఎస్. కె. థర్, హెచ్. ఎస్. చౌధురి ఇదివరకు అరెస్టయిన అయిదుగురిలో వున్నారని కార్యాచరణ సంఘం వర్గాలవారు తెలిపారు.

కేవలం ఈరెండు కార్మికసంఘాల ప్రతినిధులను అరెస్టు చేయడంవల్ల, ప్రభుత్వం కొంత మందినే ఏరికోరి అరెస్టు చేస్తున్నదని శ్రీ మధులిమాయే సోషలిస్ట్ ఎం. పి. ఆదివారం ఆరోపించి వున్నారు. ఈ రోజు అరెస్టయినవారు అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌కు చెందినవారు.

శ్రీమతి పార్వతీ కృష్ణన్ అరెస్టు

న్యూఢిల్లీ, మే 14 : రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయ సంఘం సభ్యురాలు, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి పార్వతీ కృష్ణన్‌ను నేటి ఉదయం అరెస్టు చేశారు.

పశ్చిమఢిల్లీలోని సరాయ్‌రోహిలా వద్ద సభలో ప్రసంగించడానికి వెళ్ళగా ఆమెను అక్కడ అరెస్టు చేయడం జరిగిందని మిత వాద కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం ప్రకటించింది.

నేటి ఉదయం సుమారు 20 మంది అరెస్టు చేయబడ్డారు. జాతీయ సమన్వయ సంఘం సభ్యుడు శ్రీ శ్రీకృష్ణ, ఢిల్లీమెట్రో పాలిటన్‌కవున్సిల్‌లో మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బి. డి. జోషి వారిలో వున్నారు.

రాష్ట్రపతికి ఎ శ్రీరాములు తంతి

హైదరాబాద్ : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు ఒక తంతిసందేశంలో, తమ ప్రభుత్వాన్ని కార్మిక వ్యతిరేక విధానాలు నుంచి మరలించలేక పోతే, రాష్ట్రపతి పదవికి రాజీనామా యివ్వవలసిందని కోరారు. రైల్వేసమ్మెతో జోక్యం చేసికోవాలని కోరుతూ బ్యాంకు ఉద్యోగుల సమస్యపై కేంద్రమంత్రి పంపిన శ్రీ గిరి వైదొలగిన ఉదంతాన్ని పేర్కొన్నారు.

తమిళనాడు, కేరళ ముఖ్యమంత్రుల మధ్యవర్తిత్వానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 14 : కేరళ, తమిళనాడు ముఖ్యమంత్రులు ఢిల్లీకి వచ్చి, రైల్వే కార్మిక నాయకులకు, కేంద్రప్రభుత్వానికి మధ్య సమాలోచనలు ప్రారంభమయ్యేట్లు సహాయ పడాలని సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్. జి. గోరే ఎం. పి., ఒక విజ్ఞప్తి ప్రకటన చేశారు. శ్రీ అచ్యుతమీనన్, శ్రీ కరుణానిధి గార్లకు ఇలాంటి టెలిగ్రాంలు పంపారు. ఈ ఇద్దరు ముఖ్యమంత్రులు జైలులోవున్నరైల్వే కార్మిక నాయకులకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య సమన్వయ కర్తలుగా వ్యవహరించ వచ్చునని కూడా శ్రీ గోరే సూచిస్తున్నారు.

బోనస్ వివాద పరిష్కారానికి సూచన

హైదరాబాద్, మే 14 : శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి (జనసంఘ్ ఎం. పి.) నేడిచ్చిన ఒక ప్రకటన చేస్తూ రైల్వే కార్మిక ప్రతినిధిని కూడా బోనస్ పరిశీలక సంఘంలో చేరిస్తే ఈ బోనస్ సమస్య దానంతట అది పరిష్కారమై పోగలదని సూచించారు. రైల్వే కార్మికుల కోర్కెలు తీర్చడానికి రు. 450 కోట్లు సమకూర్చడం పెద్ద కష్టమేమీ కాదన్నారు.

బంగ్లా ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్‌కు ఈ నెల 12 న ఢిల్లీ విమానాశ్రయంలో స్వాగతం చెప్పిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి

రైల్వేసమ్మెను నిర్వహిస్తున్న రాజకీయపార్టీలు, కేంద్ర కార్మిక సంఘాల మధ్య విభేదాలు

న్యూఢిల్లీ, మే 14 : సోషలిస్టు ఎం. పి. శ్రీ మధులిమాయే, ఎ. ఐ. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగేల మధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలు విస్తృత విడుదల కావడంతో రైల్వేసిబ్బంది సమ్మెకుమద్దతు ఇస్తున్న రాజకీయ పార్టీలకు, కేంద్ర కార్మిక సంఘాలకు మధ్యగల చీలిక ఇప్పుడు బయటపడింది.

ప్రస్తుత దశలో సమ్మె విషయమై అనుసరించదగిన పద్ధతులన్నిటి, ప్రభుత్వ రంగం సంస్థల సిబ్బందితో సమంగా రైల్వే ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలన్న కోరికపైన ఈ చీలిక (దానిని శ్రీ డాంగే అంతః సంబంధాలు అని అన్నారు) వచ్చినట్లు కనిపిస్తున్నది.

కొన్ని విషయాలు ఇదివరకే ఉప్పటికీ, ఇంతమునుపు అవి బహిరంగంగా చర్చించబడలేదు. శ్రీ మధులిమాయే మే 12 వ తేదీన శ్రీ డాంగేకు తాము వ్రాసిన లేఖను విడుదల చేశారు. తరువాత విస్తృ సాయంత్రం శ్రీ డాంగే ఆ లేఖకు ప్రత్యుత్తరమిచ్చి, దానిని కూడా విడుదల చేశారు.

రైల్వే సిబ్బంది పోరాటాన్ని నడిపిస్తున్న జాతీయ సమన్వయ సంఘం తాలూకు కార్యాచరణ సంఘం శనివారంనాడు సమావేశమై, ప్రభుత్వం నడ్డనుంచి ఏదైనా ప్రతిపాదన వస్తే ప్రభుత్వంతో మంతనాలు జరపడానికి సిద్ధపడ్డ తెల్పిన దరిమిలా శ్రీ లిమాయే లేఖ వచ్చింది. జైలులో ఉన్న శ్రీ జార్జి ఫెర్నాండెజును, తదితరులను విడుదలచేయవలసిందని కోరకుండానే, జైలు వెలుపలగల జాతీయ సమన్వయ సంఘం సభ్యులు ప్రభుత్వంతో మంతనాలు జరుపుతారని సమన్వయ సంఘం లిఖితపూర్వకంగా పత్రికలకు విడుదలచేసిన ప్రకటన స్పష్టంగా సూచించింది.

శ్రీ లిమాయే, శ్రీ డాంగేకి వ్రాసిన లేఖలో ఈ వైఖరిని వ్యతిరేకించారు. మొత్తం 13 మంది సభ్యులతో కూడిన కార్యాచరణ సంఘంలోనే చర్చలు సాధ్యమనీ, అసరమైతే శ్రీ ఫెర్నాండెజును, తదితరులను జైలునుంచి సమావేశమందిరానికి తీసుకువచ్చి, మళ్లీ జైలుకు తీసుకువెళ్లవచ్చునని స్పష్టం చేయాలని శ్రీ లిమాయే, శ్రీ డాంగేకు సమ్మెను బలపరుస్తున్న ఇతర పార్టీలను కోరారు.

ప్రతిష్టంభనను తొలగించి, పరిష్కారాన్ని సాధించేందుకు కార్యావరణ సంఘ సభ్యులలో జైలు వెలుపల ఉన్నవారు సైతం మంతనాలు జరుపదగునని శ్రీ డాంగే, ఆయనవర్గంవారు భావిస్తున్నట్టు, శ్రీ డాంగే, శ్రీ లిమాయేకు వ్రాసిన సమాధానం స్పష్టంచేసింది. అయితే పరిష్కారం విషయంలో తుది నిర్ణయానికి వచ్చే ముందు జైలులోలేనివారు, జైలులో ఉన్నవారిని సంప్రదించవచ్చునని కూడా శ్రీ డాంగే వివరించారు.

మే 15 వ తేదీన అఖిలభారత సమ్మెను జయప్రదం చేయడానికి రాజకీయ పక్షాలు, జైలులో లేని రైల్వే సిబ్బంది నాయకులు శాయశక్తులా, కృషిచేయాలనీ, ఆ తరువాత రైల్వే సమ్మెకు మద్దతు ఇవ్వడానికి కంసికట్టుగా చర్యలు తీసుకోవాలనీ శ్రీ లిమాయే తమ లేఖలో సూచించగా, ఈ వ్యవహారాన్ని ప్రతిష్టంభన పాలుచేసే వీలులేదని శ్రీ డాంగే తమ లేఖలో స్పష్టం చేశారు. అంతేకాక ఏదైనా సరే జోక్యం కల్పించుకుని, మంతనాలు జరిగేట్లు చేస్తే, నాకు అభ్యంతరం లేదు. అక్షలాది ప్రజల (శేయస్సు) ముఖ్యంగాని, ఎవరు చర్చలు ఏర్పాటుచేసి, పరిష్కారాన్ని సాధించారన్నది 'ముఖ్యంకాదు' అని శ్రీ డాంగే తెల్పారు.

రైల్వేలో ఒక స్థాయిలో లేదా ఒకవర్క్‌షాప్‌లో మూడిరిగా నెలల తరబడి సమ్మె కొనసాగే వీలులేదనీ, శ్రీ జార్జి ఫెర్నాండెజును, తదితర నాయకులను అరెస్టుచేస్తూ ప్రభుత్వం తీసుకున్న నీతిబాహ్యమైన చర్యకు వ్యతిరేకంగా బ్రహ్మాండమైన సమ్మె జరిపిన రైల్వే కార్మికులు, తమ నాయకుల సమ్మెకు పరిష్కార మార్గాలను అన్వేషించగలరని కూడా అశిస్తున్నారని శ్రీ డాంగే పేర్కొన్నారు.

ప్రభుత్వం ఏకోరికో కొందరిని మాత్రమే అరెస్టు చేసిందనీ, కమ్యూనిస్టుల జోలికి పోకుండా సోషలిస్టు నాయకులను మాత్రమే అరెస్టుచేసిందనీ శ్రీ లిమాయే చేసిన సూచనను శ్రీ డాంగే నిశితంగా విమర్శించారు. పందలాది కమ్యూనిస్టు కార్యకర్తలు, రైల్వే నాయకులు కూడా జైలులో ఉన్నారని ఆయన తెల్పారు.

భారత్, బంగ్లా విదేశాంగ మంత్రుల చర్చ కొనసాగింపు

న్యూఢిల్లీ, మే 14 : భారత్, బంగ్లాదేశ్ విదేశాంగమంత్రుల అంతర్జాతీయ విషయాలు, ఉపఖండం విషయాలను గురించి చర్చలు నేటి ఉదయం కొనసాగించారు. షేక్ ముజిబుర్‌రెహమాన్ భారత్ పర్యటన ముగిసినప్పుడు విడుదలయ్యే సంయుక్త ప్రకటన ముసాయిదాను వారు ఈ చర్చల్లో బహుశా రూపొందించి వుండవచ్చు.

పరిహద్దులు, ఒండొరుల భూభాగాల్లోని పరివేష్టిత ప్రాంతాల గురించిన గురించి కుటాడా ఉభయ మంత్రులు చర్చించి వుండవచ్చు.

ఇదిలా వుండగా వాణిజ్యమార్పిడులకు సంబంధించి ఉభయ ప్రభుత్వాల ముందు పుంతడానికి వివరాలు తూకాంతించడం కోసం ఉభయ వాణిజ్య మంత్రిత్వశాఖల అధికారులు నేటి ఉదయం సమావేశమైనారు. వాణిజ్య మంత్రులు నేటి సాయంత్రం సమావేశమై వివరాలు ఖరారు చేస్తారు.

ఆర్థిక సహకార విషయాల పరిశీలక బృందం సమిష్టి సంస్థలకు సంబంధించిన వివిధ ఒప్పందాలు, బంగ్లాదేశ్‌కు భారత్ పరపతికి సంబంధించిన ఒప్పందానికి తుది మెరుగులు దిద్దుతున్నది.

నేటి ఉదయం సమావేశం ముగిసిన వెంటనే ఉభయ విదేశాంగ మంత్రులు, తమ సీనియర్ అధికారులతో కలిసి రాష్ట్రపతి భవన్‌లో షేక్‌ముజిబుర్‌రెహమాన్ గౌరవార్థం శ్రీ వి. వి. గిరి యిస్తున్న విందుకు వెళ్లారు.

ఉభయ ప్రభుత్వాలు నేటి ఉదయం కలుసుకోలేదు. నేటి మధ్యాహ్నం గాని, రేపు రేపు ఉదయంగాని వారు కలుసుకునేది లేదని తెలియ రాలేదు.

ముజిబ్ రాజ్‌ఘాట్ సందర్శన

న్యూఢిల్లీ, మే 14 : బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజిబుర్‌రెహమాన్ నేటి ఉదయం రాజ్‌ఘాట్, శాంతి వనం సందర్శించి పుష్పగుచ్చాలను సమర్పించారు.

నిజాముద్దీన్ అలియా పవిత్రమందిరాన్ని కూడా ఆయన సందర్శించారు.

అన్ని రైల్వేలలోను పరిస్థితి సంతృప్తికరం: రాజ్యసభలో మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, మే 14: అన్ని రైల్వేలలోను పరిస్థితి ఎంతో సంతృప్తికరంగా ఉన్నదని రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

రైల్వే ఉద్యోగుల సమ్మె ప్రారంభమై నేటికి ఏడు రోజులయింది. ఈ సమ్మెకు సంబంధించిన తాజా పరిస్థితిపై శ్రీ మిశ్రా ప్రకటన చేస్తూ దక్షిణ, దక్షిణమధ్య రైల్వేలలో పరిస్థితి ఇంచుమించు మామూలుగా ఉన్నదనీ, గూడూరువద్ద గూడ్సును స్వేచ్ఛగా మార్చిడి చేసికొంటున్నారనీ చెప్పారు. విజయవాడ నుంచి అపూర ధాన్యాలు, పెట్రోలియం ఉత్పత్తులు రవాణా మామూలుగానే సాగుతోందన్నారు.

అన్ని ఉక్కు కర్మాగారాలకు విద్యుదుత్పాదక స్టేషన్‌లకు బొగ్గు సరఫరా ఎంతో సంతృప్తికరంగా ఉన్నదని కూడా శ్రీ మిశ్రా చెప్పారు.

ఒక్క బొంబాయి ప్రాంతంలో తప్ప పశ్చిమ, మధ్య రైల్వేలలో రైళ్ల నడక ఇంచుమించు మామూలుగానే ఉన్నదనీ, సామగ్రిని ప్రయాణికులను పూర్తిగా సంపడం జరిగిందనీ అన్నారు. బొంబాయి ప్రాంతంలో కూడా రవాణా పరిస్థితి ఇంకా మెరుగయినదనీ బొంబాయికి, బొంబాయినుంచి ఇతర ప్రాంతాలకు అత్యవసర గూడ్సు నడిచాయన్నారు.

ఉత్తర రైల్వేలో కూడా పరిస్థితి మెరుగయిందని రైల్వేమంత్రి అన్నారు.

—:o:—

లారీతో కారు ఢీ : ఒకరి మృతి:నల్గురికిగాయాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 14: విజయవాడ—హైదరాబాద్ రహదారిలో హైదరాబాద్ నుంచి 93 కిలో మీటర్ల దూరాన నిన్న ఒక కారు, లారీ ఢీ కొనగా ఒక వ్యక్తి మరణించాడని నలుగురు గాయపడ్డారని యిక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి వార్త అందింది.

ఆ కారు భారత భూగర్భ సర్వే సంస్థకు చెందినది. కారులో వున్న, గాయపడినవారిలో ముగ్గురు సర్వేసంస్థ సీనియర్ అధికారులు. మరణించిన వ్యక్తి ఆ అధికారులలో ఒకరి సోదరి. ఆమె కూడా కారులోనే ప్రయాణం చేస్తున్నది. గాయపడిన నాలుగవ వ్యక్తి కారు డ్రైవరు. గాయపడిన వారినందరిని సూర్యాపేట ఆసుపత్రిలో చేర్చారు. దర్యాప్తు జరుగుతున్నది.

—:o:—

రాజ్యసభ వాయిదా

న్యూఢిల్లీ, మే 14 : రాజ్యసభ సమావేశం నేడు నిరవధికంగా వాయిదాపడింది.

'భారత్ బంద్'లో పాల్గొన వద్దు:26మందిఎం.పి.లవిజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 14 : ఈ నెల 15న భారత్‌బంద్ జరపాలని కేంద్ర కార్మిక సంఘాలు యిచ్చిన పిలుపును రద్దుచేయ వద్దని 26 మంది కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు, దేశప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పిలుపు పూర్తిగా రాజకీయమైనదనీ దీనిని అభివర్ణించారు. రైల్వే ఉద్యోగులు, దేశప్రజలు పడుతున్న ఇబ్బందులనుంచి రాజకీయ లబ్ధులను సాధించుకోవాలని సమ్మె వాయకులలోని దుస్సాహస శక్తులు చూస్తున్నాయన్నారు.

భారత్ బంద్ పిలుపును విమర్శించవలసిందిగా ప్రకటన చేసిన వారిలో శ్రీయుతులు శశిభూషణ్, సుబోధ్‌కిశోర్ సిన్హా, కతో సల్ పాల్‌కపూర్, శ్రీమతి అజితాఖాన్ ప్రభృతులు ఉన్నారు.

ప్రజలంతా సమైక్యతతో ఈ సవాలును ఎదుర్కొనాలనీ, బంద్‌కు వ్యతిరేకంగా బహిరంగ సభలను, పూరేగింపులను జరుపవలసిందనీ శ్రీ సుబోధ్‌కిశోర్ కోరారు.

ఢిల్లీప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ప్రత్యేకంగా ఒక ప్రకటన చేస్తూ బంద్ రోజున రాజధానిని ప్రశాంతంగాను, మామూలుగాను ఉంచవలసిందని కార్మిక సంఘాలవారు, వాణిజ్యాది ఇతర సంస్థలకు విజ్ఞప్తి చేసింది. సమ్మెను ఉపసంహరించుకోవాలని రైల్వే ఉద్యోగులను కోరుతూ సమస్యలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవలసిందని రైల్వేశాఖకు సూచించింది.

స్టేట్‌బ్యాంకు సమ్మె

రైల్వే ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా ఈ నెల 15న సమ్మె జరుపవలసిందని స్టేట్ బ్యాంకు ఉద్యోగులకు ఈ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జె. ఎన్. కపూర్ విజ్ఞప్తి చేశారు.

కలకత్తా, బొంబాయిలలో రైళ్ల నడక తగ్గుదల

కలకత్తా, మే 14 : తూర్పురైల్వేలో గతరాత్రి విధ్వంసక చర్యం ఫలితంగా హావుర్రా, బండేల్, హావుర్రా—బుర్దాన్ విభాగాలలో రైళ్ళ రాకపోకలు బాగా దెబ్బతిన్నాయని రైల్వే అధికారులు ప్రకటించారు.

ఒకచోట పోవర్‌హెడ్‌ట్రాక్షన్ తీగెలు కత్తరించారని, ఒకచోట పోవర్‌హెడ్ తీగెల మీద ఇనుపగొలుసువేశారని, దీనివల్ల రైళ్ళ రాకపోకలకు ఏలులేక పోయిందని వివరించారు.

పోతే ఇతర విభాగాలలో రైలు సర్వీసుల పరిస్థితి మామూలుగానేవుంటున్నాయి. హావుర్రా—బరగ్‌పూర్ సెక్షన్‌లో పరిస్థితి బాగా మెరుగుపడినట్టు ప్రకటించారు.

బొంబాయి ప్రాంతంలో

బొంబాయి, మే 14 : బొంబాయి నగరంలో మధ్య — పశ్చిమ రైల్వేలకు చెందిన ఉపనగర రైల్వే సర్వీసులు, తగ్గించిన షెడ్యూల్ ప్రకారం కూడా నడవలేదని రేపు "భారత్ బంద్" కావడం దీనికొక కారణమని రైల్వే అధికారులు ప్రకటించారు.

పోతే మిగిలిన రైల్వే సర్వీసులు షెడ్యూల్ ప్రకారం నడుస్తున్నవని, కాకపోతే ముఖ్యమైన రైళ్ళు లంబ్యంగా నడుస్తున్నవని కూడా వారు వివరించారు.

దక్షిణ రైల్వేలో

మద్రాసు, మే 14 : దక్షిణ రైల్వేలో పలక్కాట్ డివిజన్‌లోని మలబార్ ప్రాంతంలో మినహా మిగిలిన చోట్ల పరిస్థితి మెరుగవుతున్నట్లు, శుక్రవారం రైల్వే అధికారులు ప్రకటించారు.

గూడూర్ నుంచి దక్షిణ రైల్వేకు ఏడు గూడ్సురైళ్ళు అందరూ సూరాపు బొగ్గు రైళ్ళు, బీహార్ నుంచి ఒక లారీ ధాన్యాల స్పెషల్ రైలు చేరినవని కూడా వివరించారు.

మద్రాసు సెంట్రల్ నుంచి బృందావన్, దాదర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లు సకాలంలో బయలుదేరి వెళ్ళినవన్నారు. ఈ రైళ్ళు కూడా ఆయా ప్రాంతాల నుంచి సకాలంలో చేరాయి. నిన్న మొన్న రైళ్ళు ఆలస్యంగా చేరాయి.

మైసూరు డివిజన్‌లో

బెంగుళూరు, మే 14 : మైసూరు డివిజన్‌లో రైళ్ళు, సెలవు రోజుల కూడా, రైల్వే సమ్మెకు పూర్వం లాగేమామూలుగా నడిచినట్టు, పూర్తి స్థాయిలో నిర్ణీత వేళలకు నడుస్తున్నట్టు రైల్వే అధికారులు ప్రకటించారు.

భారత్ బంద్ పిలుపు ఉపసంహరణకు రైల్వేసమ్మెపై పరస్పర ఆరోపణలతో పోస్టర్లు

న్యూఢిల్లీ, మే 14 : రైల్వే సమ్మెపై రాజధానిలో నేడు ప్రముఖంగా పోస్టర్లు వెలిశాయి. సమ్మెకు మద్దతు ఇస్తున్న కార్మిక సంఘాల మధ్య కొన్ని విభేదాలు ఉన్నట్లు, ఈ పోస్టర్లనుబట్టి తెలుస్తోంది.

సి. పి. ఐ—ఎం., సి. ఐ. టి. యు. ఐ.కు చెందినదిగా చెప్పబడుతున్న పోస్టర్‌లో ఇలా ఉన్నది : రైల్వే సిబ్బంది చేసు కోర్కెలు, బులెట్టను చదివాస్తున్నారు. రేపు సీపంతు వస్తుంది. అందువల్ల రైల్వేసిబ్బందికి మద్దతు ఇవ్వండి.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల పేరిట వెలువడిన మరొక పోస్టర్ శీర్షిక ఇలా ఉన్నది:— హార్కిస్టులు రైల్వే సమ్మెను లోపలనుంచి విధ్వంసం చేస్తున్నారు. మే 10వ తేదీనుంచి నిరవధిక సమ్మె ప్రారంభించవలసిందని తంతి, టపాలాశాఖ సిబ్బందికి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పిలుపునిచ్చి, ఆ తరువాత మే 12వ తేదీన దానిని ఉపసంహరించి, హార్కిస్టులు రైల్వే సిబ్బందికి ద్రోహం చేశారనీ, వారిని చెప్పుపోటు పొడిచారనీ ఈ పోస్టర్ ఆరోపించింది.

అఖిలభారత రైల్వే సిబ్బంది సమాఖ్యకు ఆపాదించబడిన మరొక పోస్టర్ శ్రీ ఎస్. ఎ. డాంగేను, సి. పి. ఐ. ని. ఏమర్శించింది. శ్రీ డాంగేను ఎందుకుఅరెస్టు చేయలేదో, సమ్మెకు ముందుగా కమ్యూనిస్టుపార్టీ ఐ. ఆర్. టబ్ల్యు ఎస్. అన్న పేరుతోకొత్తసంఘాన్ని ఎందుకు పెట్టిందో అర్థంకావడంలేదనీ ఆ పోస్టర్ అభిప్రాయం ప్రకటించింది.

ఈ పోస్టర్లను ఆయా సంఘాల వారు జారీ చేశారో లేదో స్పష్టంగా తెలియరాదు.

(పి. టి. ఐ)



బీహార్ అసెంబ్లీ రద్దు:త్వరలో ఎన్నికలు: జైప్రకాశ్ సూచన

పాట్నా, మే 14 : గత సార్వత్రిక ఎన్నికల అనంతరం బీహార్‌లో పరిస్థితిపూర్తిగా మారిపోయి ఉండడం దృష్ట్యా ప్రజలకు ప్రాతినిధ్యం వహించే హక్కును శాసనసభ్యులు కోల్పోయారనీ, అందువల్ల నిర్దుష్టము, సమర్థవంతము అయిన ప్రభుత్వాన్ని సమకూర్చేందుకు తిరిగి వారు ప్రజల ఆదేశాన్ని పొందాలనీ సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయన్ ఒక ప్రకటనలో సూచించారు.

శ్రీ నారాయన్ వెల్లూరునుంచి జారీచేసిన ఈ ప్రకటనను బీహార్ సర్వోదయ మండలి విస్తృ సాయంత్రం విడుదల చేసింది.

"బీహార్‌లో ప్రస్తుత శాసనసభను రద్దు చేయాలి. కొద్దికాలంపాటు అ రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించి, వీలైతే రాష్ట్రపతి ఎన్నికలకు ముందుగానే శాసనసభకు కొత్తగా ఎన్నికలు జరపాలి" అని శ్రీ నారాయన్ తమ ప్రకటనలో తెల్పారు.

"సంకల్పం ఉండాలేగాని, ఇది అసాధ్యమైన విషయమేమీకాదు. ఏదీఏమైనా రాష్ట్రపతి ఎన్నిక సమస్యను లేవదీయడం రాష్ట్రంలో నెలకొని ఉన్న తీవ్ర పరిస్థితి దృష్ట్యా బొత్తిగా అనవసరం. ఒకటి కాదు అంతకంటే ఎక్కువ శాసన సభలు రద్దు అయినప్పుడు రాష్ట్రపతి ఎన్నిక చెల్లదని సుప్రీమ్ కోర్టు సలహా ఇచ్చినట్లయితే, రాష్ట్రపతి ఎన్నికకు తగిన పరిస్థితులు సృష్టించబడేవరకు ప్రస్తుత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆపదవిలో కొనసాగాలి. ఇందుకు అవ సరమైతే రాజ్యాంగాన్ని సవరించాలి" అని కూడా ఆయన అన్నారు.

బీహారు పక్షపక్ష ఎం.ఎల్.ఎ.లకు వాజ్‌పాయ్ విజ్ఞప్తి

రాష్ట్ర శాసనసభ రద్దుకు దారితీసే నిమిత్తం జూన్ 5 వ తేదీలోగా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేయవలసిందని జన సంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయ్ (ఎం. పి.) బీహార్ శాసన సభలోని ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేశారు.

రాజీనామా చేయవలసిందిగా కాంగ్రెసు శాసన సభ్యులపై వత్తిడి తెచ్చేందుకు కైతికంగా పత్తిడి తీసుకురావలసిందని కూడా శ్రీ వాజపాయ్ నిన్న సాయంత్రం ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ యువ జనులకు, విద్యార్థులకు సూచించారు. అయితే ఇందుకు బలవంతపు పద్ధతులను అనుసరించ వద్దని ఆయన వారికి సలహా ఇచ్చారు.

ధరల పెరుగుదలకు, నెచ్చుమీరిన అవినీతికి వ్యతిరేకంగా, విద్యార్థుల ఉద్యమాన్ని తాము బలపరుస్తూన్నామని శ్రీ వాజపాయ్ అన్నారు. శాసన సభను రద్దుచేయాలన్నది చరమ లక్ష్యంకాదనీ, క్రుళ్లిపోయిన ప్రస్తుత వ్యవస్థను అంతమొందించడానికి అది ఒక సాధనం మాత్రమేననీ కూడా ఆయన అన్నారు.

రైల్వే సమ్మెకు తాము మద్దతు ఇస్తున్నామని కూడా శ్రీ వాజపాయ్ అన్నారు. బోనస్ ఇవ్వాలనీ, ఇతర ప్రభుత్వ రంగం సంస్థలతో సమంగా జీతాలు ఇవ్వాలని రైల్వే సిబ్బంది కోరిన కోరికలు సమంజసమైనవని ఆయన తెల్పారు.

శ్రీనగర్‌లో భూకంపం

న్యూఢిల్లీ, మే 14 : శ్రీనగర్‌లో నిన్న రాత్రి 11.13 గంటలకు కలిగిన భూప్రకంపనం కొద్దిపాటి భూకంపం వల్ల సంభవించినట్టేదని ఈ భూకంపం కేంద్రం హిందూకుష్ ప్రాంతంలో వున్నదని వాతావరణ పరిశోధక శాఖ తెలిసింది.

ఈ భూప్రకంపనం సుమారు 10 సెకన్లు వున్నది.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 14 : విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 99.8 డిగ్రీలు. (ఫారన్‌హిట్).

వైద్యుని హత్య: ముద్దాయికి యావజ్జీవ జైలు శిక్ష

రాజమండ్రి, మే 14 : దేవీపట్నం ప్రభుత్వ ఏకాంతంకు అక్రమ సంబంధాలు ఉన్న విషయం గ్రామీణ ఆసుపత్రికి చెందిన మెడికల్ ఆఫీసర్ తవారి ధనరాజును హత్యచేసిన నేరానికి బళ్ల సత్యనారాయణదాసుకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ మొదటి అదనపు జిల్లా న్యాయమజిస్ట్రేట్ శ్రీ గోగినేని రాధాకృష్ణారావు ఇటీవల తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఇంటర్ మీడియట్ చదువుతున్న ఎస్. లక్ష్మీ సూర్యకాంతం అనే విద్యార్థిని ముద్దాయి వివాహం చేసుకోదలిచారు. ఆ అమ్మాయి తండ్రి అనారోగ్యంగా ఉండడంవలన చికిత్స చేయటానికి వెడుతున్న డాక్టరు ధనరాజును, లక్ష్మీసూర్యకాంతం ఆమె సోదరుడు రాజేశ్వరరావు, ఆమె బంధువు సత్యనారాయణ కలసి ఆపి, ఆ అమ్మాయి పెళ్ళి విషయం మాట్లాడి, ఆమె తండ్రి ఆరోగ్యం గురించి ఆలోచించకుండా పెళ్ళి చేయకపోతే ఆమె ఆత్మహత్య చేసుకుంటుందని బెదిరించారు. ఆ తరువాత ఆ అమ్మాయి ఇంటికి వెళ్ళ

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. నవమి : 1974 వ సం. మే 15 బుధవారం ఉదయం : బ. నవమి : 24.00, శతభిష : 24.00, వర్జ్యం : వ. 12.46 మొదలు 2.31 వరకు.

1974 వ సం. మే 16 గురువారం ఉదయం : బ. దశమి : ఉ. 5.44, శతభిష : ఉ. 7.10, వర్జ్యం : వ. 2.00 మొదలు 3.43 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒకులేలుని యొవరించిన
పరమక యుప్రియము మన మనంబునకగు దా
వారులకు నవి సేయుకునికి
కథయాయము పరమ ధర్మపథములు కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. నవమి : బుధవారం

బంద్ ఎందుకు

—:o:—

బుధవారం నాడు బంద్ జరిగి తీరాలని ప్రముఖ కార్మిక నాయకులు కొందరు ప్రకటనలు చేశారు. కాంగ్రెసు పార్టీకి సన్నిహితంగా ఉండే ఒక పెద్ద కార్మిక సంఘం వారికి దూరంగా ఉండి పోయినప్పటికి బంద్ చేయాలనే కార్మిక నాయకుల పలుకుబడి తక్కువేమీ కాదు. రైల్వే సమ్మెతో పాటు ఈ బంద్ కూడా కలసి జనసామాన్యం విత్యజీవితానికి ఇబ్బంది కల్గించే పరిస్థితులని కొంతకాలమైనా కలిగించక మానదు. భారతదేశంలోని నగరాలలో నివసించే వారికి బంద్‌లు బాగా అలవాటై పోయాయి. ఇన్నిటి లోనూ ఇదొకటి అని వారు తమకి తామె నచ్చ చెప్పుకోవచ్చు. అయితే, రైల్వే సమ్మె ప్రభుత్వోద్యోగుల వేతనాలకి సంబంధించిన కొన్ని సిద్ధాంతాల విషయమై కొన్ని సందేహాలని లేవదీసినట్లే ఈ బంద్ ప్రతిపక్ష నాయకులు కొందరి వైఖరులకి సంబంధించిన సందేహాలని కొన్నిటిని లేవదీస్తోంది. కాంగ్రెసు పార్టీకి స్పష్టంగా వ్యతిరేకంగా ఉండే రాజకీయ పక్షాలకి చెందిన కార్మిక నాయకుల వైఖరుల విషయంలో అయోమయ పరిస్థితి ఏమీలేదు. కార్మిక వర్గాల ప్రతినిధులమని చెప్పుకునే వారు కొందరు కాంగ్రెసు ప్రభుత్వాన్ని మొత్తం మీద బలపరుస్తున్నారు. రైల్వే సమ్మెని అణచివేయడానికి వారు ఇష్టపడుతున్నట్లు మాత్రం కన్పించదు. సమ్మెదారులు, అధికారుల మధ్య విభేదాలు పెరిగిన కొద్దీ వీరు అధికారంలో ఉన్నవారికి దూరం కావలసి వస్తుందని ఊహించాలి. అరెస్టు అయిన కార్మిక నాయకులు విడుదల కాకుండానే మంతనాలు జరుపవచ్చుననే వారు కార్మికులలో తమ పలుకుబడిని పెంచుకొనడానికి ప్రయత్నిస్తున్నారని ఊహించవచ్చు. క్రమంగా రైల్వే సమ్మెలోకి "రాజకీయాలు" పెద్ద పెట్టున ప్రవేసిస్తున్నాయని కూడా ఊహించవచ్చు. సమ్మెదారులు, అధికారులు ఈ పరిణామాన్ని గమనించి దేశాన్ని పీడిస్తున్న ప్రస్తుతపు సమస్యని వీలయినంత త్వరలో పరిష్కరించటానికి ప్రయత్నించాలి. పరంపరాలకి పోయే వారు సాధారణంగా నిదానంగా ఆలోచించే శక్తిని వదులుకుంటూ ఉంటారు. అటువంటి వారిని రెచ్చకొట్టటం అంతకష్టంకాదు. బంద్ వలన కలిగే ప్రయోజనం ఏమీ ఉండదు.

రైల్వేసమ్మె పరిష్కారసాధనకై రాష్ట్రపతి జోక్యానికి ప్రతిపక్షాల నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 14: ప్రస్తుత రైల్వే సమ్మెవల్ల ఏర్పడిన పరిస్థితి సందర్భంలో జోక్యం చేసుకుని రైల్వే కార్మికుల జాతీయ కార్యాచరణ సమితితో చర్చలు పునరుద్ధరించేట్లుగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి ఆరు ప్రతిపక్షాలకు చెందిన నాయకులు నిన్న విజ్ఞప్తి చేశారు.

వారు నిన్న మధ్యాహ్నం రాష్ట్రపతికి ఒక విజ్ఞాపిత్రం సమర్పిస్తూ, చర్చలు పునరుద్ధరణకు ముందు అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలన్న షరతు పై రైల్వే సిబ్బంది ప్రతినిధులు పట్టుబట్టడం మాని వేశారన్న విషయం ప్రస్తావనకు తెచ్చారు.

నిన్న రాష్ట్రపతిని కలుసుకున్న వారిలో శ్రీ నిరెన్‌ఘోష్ (మార్క్సిస్టు) శ్రీ భూపేష్ గుప్తా (సి. పి. ఐ.) ఎల్. కె. అద్వానీ (జనసంఘ్) మధుదండావతే, మధులిమాయే (సోషలిస్టు పార్టీ) రాజనారాయణ (ఎస్. ఎస్. పి.) అబ్దుల్‌కాదర్, దండపాణి (డి. ఎం. కె.) వున్నారు.

తాను ప్రధానమంత్రిని కలుసుకుని, రైల్వే సమ్మె పరిస్థితి పై ఆమెతో చర్చించగలనని రాష్ట్రపతి తమకు హామీ ఇచ్చినట్లు శ్రీ దండావతే తెలిపారు.

ప్రస్తుతం జైలులోవున్న కార్యాచరణ సమితి సభ్యుల నిర్బంధం కొనసాగిస్తూనే చర్చలకు తీసుకు రావచ్చునని ఈ విజ్ఞాపిత్రం సూచించింది.

ప్రభుత్వం తమపట్ల విడుపులేని వైఖరిని, పరస్పర వైరుధ్యంతో కూడిన వైఖరిని విడనాడి చిత్తశుద్ధితో చర్చలప్రారంభిస్తే, సత్వరంగా గౌరవప్రదమైన పరిష్కారం కుదిరి, రైల్వే సర్వీసుల పునరుద్ధరణ జరుగగలదని తాము విశ్వసిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

సమ్మెవల్ల జాతీయ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్న విషయమై ప్రతిపక్ష నాయకులు రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు.

రైల్వే సిబ్బంది షరతు

న్యూఢిల్లీ, మే 14 : ఎలాంటి సంప్రదింపులనయినా జాతీయ సమన్వయ సంఘం కార్యాచరణ సంఘం సభ్యులందరితోను రైల్వే పనివారి కోర్కెల పరిష్కారం విషయంలో ప్రభుత్వం జరుపవలసి ఉంటుందని సంఘ ప్రతినిధి చెప్పారు.

శ్రీ ప్రియగుప్త మిగిలిన కార్యాచరణ సంఘం సభ్యులు యీ విషయం పత్రికా విలేఖరులకు తెలియ జేశారు.

సంప్రదింపులకు ముందు షరతుగా శ్రీ జార్జి ఫెర్నాండెజును, అరెస్టు అయిన కార్యాచరణ సంఘం సభ్యులను విడుదల చేయాలని తాము కోరడం లేదన్నారు.

చర్చలు జైలులో జరుపవచ్చు. లేదా వారిని సంప్రతింపులకు తీసుకువచ్చి తిరిగి జైలుకు పంపవచ్చునన్నారు.

సంప్రతింపులు జరిగి పరిష్కారం కుదరనిదే సమ్మె ఉపసంహరించడం జరుగదన్నారు.

సమ్మె, సంప్రతింపులు ఏకకాలంలోనూ సాగుతూ ఉంటాయా అని ప్రశ్నించగా సమ్మెలో ఉండగా లోకోమోషన్, డాక్టర్లు, ఎల్. ఐ. సి. పనివారిలో ప్రభుత్వం ఎలా సంప్రతింపులు జరిపిందని శ్రీ సుదర్‌ముఖర్జీ అన్నారు.

ప్రభుత్వ వైఖరిని కార్యాచరణ సంఘం విమర్శించింది. ప్రజల యిక్కట్లు పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం అణచివేయాలని ఎంత ప్రయత్నిస్తున్నా అన్ని జోనులలోను రైల్వే పనివారి సమ్మె సాగుతున్నదన్నారు.

లిమాయే లేఖ

న్యూఢిల్లీ, మే 14: అరెస్టు అయిన శ్రీ జార్జిఫెర్నాండెస్ వంటి నాయకులు పాల్గొనకుండా సమ్మె చేస్తున్న రైల్వే పనివారికి ప్రభుత్వానికి మధ్య సంప్రతింపులు ఉండవని సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే అన్నారు. బోనస సమస్య పై ప్రభుత్వ రంగం ఉద్యోగులలో సమానస్థాయి విధ్యయంలోను ప్రభుత్వ వైఖరిలో మార్పు ఉండాలని కూడా అన్నారు.

శ్రీ ఎస్. ఎ. డాంగేకు 12 వ తేదీన వ్రాసిన లేఖలో శ్రీ లిమాయే షరతులు తెలియచ్చాయి. నేడు ఆ లేఖను సోషలిస్టు పార్టీ కార్యాలయం వారు విడుదల చేశారు.

మూడు సూత్రాల పథకాన్ని రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయ సంఘం కార్యాచరణ సంఘం తిరస్కరించింది. 13 మంది గల పూర్తి కార్యాచరణ సంఘం మాత్రమే సమ్మెను ఉపసంహరించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం వారు ఏదయినా ప్రతిపాదనతో ముందుకు వస్తే సంప్రతింపుల ద్వారా పరిష్కారానికి కార్యాచరణ సంఘం సుముఖత వ్యక్త పరచింది.

సంప్రతింపులకు తాము సిద్ధంగా ఉన్నామని కార్యాచరణ సంఘం సభ్యులలో ఒకరయిన శ్రీ గోఖలే చెప్పారు.

ఇరాన్ పారిశ్రామిక విప్లవం

ఇటీవలే ఇరాన్ అయిదు అణుశక్తి ద్వారా విద్యుచ్ఛక్తి తయారు చేసే పవర్ స్టేషన్‌లని కొనటానికి ప్రాన్సుతో ఒప్పందం చేసుకుంది. వీటి మొత్తం శక్తి 5000 మెగావాట్లు. వీటి వెల కనీసం 150 కోట్ల డాలరులు. ఇరాన్ బ్రిటన్‌తో కూడా ఇటువంటి ఒప్పందం ఒకటి చేసుకుంది. ఎంతో పెట్రోలు సంపద కల ఇరాన్ అణుశక్తి ద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే కర్మాగారాలకి ఇంత ప్రాధాన్యత ఇవ్వటం గమనించతగిన విషయం.

ఇరాన్ పెట్రోలు సంపద మీదపూర్తిగా ఆధారపడటం మంచిదికాదని నిర్ణయించుకుందన్న మాట.

అయితే, ఇరాన్ అధిపతి 'షా' ఏదో, పన్నెండేళ్లలో తన దేశాన్ని ప్రపంచంలోని పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన దేశాలతో ఒకటిగా దిద్దుటానికి తన దేశం పెట్రోలు సంపదని వాడటానికి పూనుకున్నాడు. ఆసియాలో జపాన్ తరువాత ఇరాన్ అభ్యభివృద్ధి చెందిన దేశం కావాలని ఇరాన్ 'షా' ఆశయం.

ఆరబ్బు దేశాల అధిపతులు కొందరు తమ పెట్రోలు ఆదాయాంని విదేశాలలో పెట్టుబడికి వాడుకుందామనుకుంటున్నారు. ఇరాన్ అధిపతి తన దేశం పెట్రోలు ఆదాయాన్ని దేశంలోనే పారిశ్రామికాభివృద్ధి కోసం వినియోగించుకోటానికి నిశ్చయించుకున్నాడు. ఇరాన్ జనాభా మూడు కోట్ల ఇరవయి లక్షల నిండా కొంచెం ఉంది. రాగి, బొగ్గు మొదలయిన వాటి నిలవలు చాలా ఉన్నాయి. వివిధంగా చూసినా ఇరాన్ పరిశ్రమలని బాగా పెంచుకొనటానికి ప్రయత్నిస్తోందనవచ్చు.

"అణుశక్తి ద్వారా విద్యుచ్ఛక్తి తయారు చెయ్యగలిగిన వారు అణుశక్తి ద్వారా అస్త్రాలని తయారు చెయ్యలేరా?" అన్న ప్రశ్న ఈ సందర్భంలో ఉదయించక తప్పదు. ఇరాన్ కొంత కాలంగా ఆయుధాల మీద విపరీతంగా ఖర్చు చేస్తోంది. అయిదు సంవత్సరాల క్రితం ఇరాన్ ఆయుధాల మీద బడ్జెట్టు 50 కోట్ల డాలరులు కూడా ఉండేదికాదు. ఇప్పుడది 250 కోట్ల డాలరులు ఉంటుందని అంచనా. (జాతీయోత్పత్తిలో ఇది 11 శాతం) పెట్రోలు ఆదాయాలు పెరిగిన కొద్దీ ఆయుధాల కొనుగోలు కూడా పెరిగే అవకాశం ఉంది.

ఇరాన్ అయుధ బలం సుమ్మపక్కన దేశాల వారికి కొంత ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్ అధిపతి ఈ ఆయుధబలమే తన దేశాన్ని శత్రువుల బారి నుంచి రక్షించగలదని వాదిస్తాడు. ఇరాన్‌లో ఆయనకి వ్యతిరేకంగా ఉండేవారు అంత బలహీనులు కారు. అప్పుడప్పుడు పోట్లాటలు ఏవో జరుగుతూనే వుంటాయి. ఎందరో ప్రాణాలు కోలుపోతూనే ఉంటారు.

ఇక ఇరాన్ వైఖరిని గురించి వేరే చెప్పనవసరం లేదు. ఇరాన్ దక్షిణ ప్రాంతంలో బలరబిస్తాన్ స్పష్టి కోసం బాగ్దాద్ (ఇరాన్ రాజధాని)లో ఉంటున్న కొందరు ప్రయత్నిస్తూనే ఉన్నారు.

బిమాన్, బెలూబిస్తాన్‌లలో కూడా ఇరాన్‌కి వ్యతిరేకంగా ఉండే శక్తులు బలపడుతున్నాయి. 'షా' వీటిని అదుపులో పెట్టటానికి ఆ దేశాల ప్రభుత్వాలకి సహాయం చేస్తున్నాడు.

ఆఫ్రికాలో ఉండే లిబియా నియంత కర్నెల్ గడ్డాఫీ కూడా ఇరాన్ శత్రువుగా పరిగణింపబడుతున్న ఒక బిమాన్ ఉద్యమకారులకి బాగా మద్దతు ఇస్తున్నాడు. పాకిస్తాన్‌లో కొందరు ఇరాన్ వ్యతిరేకులకి ఆయుధాలు సరఫరా చేస్తున్నారుట.

ఇరాన్ అభివృద్ధి పథకాలు, ప్రణాళికలు ఎందుకు, ఏవిధంగా జరుగుతున్నాయని తెలుసుకొనదలచిన వారు ఈ పరిస్థితులన్నిటిని గుర్తు ఉంచుకొనాలి.

(పో. వ. ఫీ.)

రాబర్ట్ జోసఫ్

కున్నాడు. ఆసియాలో జపాన్ తరువాత ఇరాన్ అభ్యభివృద్ధి చెందిన దేశం కావాలని ఇరాన్ 'షా' ఆశయం.

ద్విపాత్రాభినయం!

హీరోగా వెండి తెరను ప్రకాశింపచేసాడు. విలన్‌గా కాలంకలిసిరాగా గోవా లో రాణించాడు. తరువాత అతడికి డ్యాన్సర్లు నటుడు అయ్యే పాత్రలను దర్శకు లివ్వడం, వాటిని జనం బిసిస్ చెయ్యడం జరిగింది. ఇప్పుడతడు చెయ్యలేని పాత్రలంటూ ఏవీలేవు.

కృషితో నాస్తి దుర్భిక్షమే అంటారే. అది అతడి పట్ల నిజమని నిరూపించింది. ఎంత వుత్తమ నటుడు, అంతటి వుత్తమ గుణ సంపన్నుడు,

ఇప్పుడాయన దేవీ ఆర్ట్స్‌వారి "ధనవంతులు—గుణ వంతులు" చిత్రంలో ద్విపాత్రాభినయం చేసు న్నాడు. ఆయన యీపాటో మనిషి, ఈ చిత్రాన్ని విజ్ఞ పూర్ణచంద్రరావు, నాగేశ్వరరావు నిర్మిస్తున్నారు.

దినఫలం

15-5 1974 బుధవారం

శక సం. 1896 వైశాఖ మాసం 25

★ మేషం:— వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

★ వృషభం:— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

★ మిథునం:— అన్ని వ్యవహారాలు బాగుంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ కర్కాటకం:— అనవసరమైన శ్రమ కలుగుతుంది. బంధువులకు చికాకులు ఏర్పడతాయి.

★ సింహం:— ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

★ కన్య:— ఇతరుల నిమిత్తం మీరు శ్రమకు గురి కాగలరు. ఆంబరం కోసం వ్యయం చేస్తారు.

★ తుల:— మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

★ వృశ్చికం:— సామాన్యమైన పనులకు కూడా ఎంతో కృషి చేయవలసిన వస్తుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

★ ధనుస్సు:—వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి.

★ మకరం:— రావలసిన డబ్బు సమయానికి అందగలదు. కుటుంబ సంతోషం లభిస్తుంది.

★ కుంభం:— వృత్తి వ్యాపారాలో ఆసుకూలత లభించగలదు. నిరోధ కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ మీనం:— వ్యతిరేకమైన వార్తలను వింటారు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

— మహేష్.

సెంట్రల్ రైల్వేలో 5 వేల మంది తొలగింపు

బొంబాయి, మే 14: సెంట్రల్ రైల్వేకు 5 వేల మంది తాత్కాలికోద్యోగులను సర్వీలో నుంచి తొలగిస్తూ నోటీసులు జారీ చేయాలని నిర్ణయించింది.

పశ్చిమ రైల్వే కూడా అధిక సంఖ్యలో తాత్కాలికోద్యోగులను సర్వీసు నుంచితొలగించాలని నిర్ణయించింది.

విధులకు హాజరుకాని 5 వేల మంది తాత్కాలికోద్యోగులకు నోటీసులు జారీ చేస్తున్నట్టు సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ చెప్పారు.

పశ్చిమ రైల్వేలో ఎంతమంది తాత్కాలికోద్యోగులకు నోటీసులు జారీ చేస్తున్నది తన వద్ద ప్రస్తుతానికి లెక్కలులేవని పశ్చిమ రైల్వే జనరల్ మేనేజర్ చెప్పారు.

—:o:—

బొంబాయిలో స్టేషను మాస్టరుకు కత్తిపోట్లు

బొంబాయి, మే 14 : బొంబాయి విక్టోరియా టర్మినస్ వద్ద మధ్యరైల్వే సబ్‌అర్బన్ విభాగానికి చెందిన స్టేషన్‌మాస్టరు నిన్న కత్తిపోట్లకు గురయారు. రైలుబండ్లను సంపుతుండగా ప్లాటుఫారంపై ఆయనను కత్తితో పొడిచారు.

కత్తితో గాయాలు అయిన స్టేషను మాస్టరుపేరు శ్రీ టి. సి. మేయర్, అని జనరల్ మేనేజరు శ్రీ బి. డి. మెహ్రా చెప్పారు. ఆయనకు మూడు గాయాలయినాయన్నారు. బైకుల్లా రైల్వే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రిలో 5 వేలు జరగగా పరిశోధకంగా ఆయనకు యిచ్చినట్టు శ్రీ మెహ్రా చెప్పారు.

కుర్లాకార్‌షెడ్‌లో పనిచేసే రైల్వే పనివారు గురునాథదినకర్‌మస్కర్ కత్తితో స్టేషన్ మాస్టర్‌ను పొడిచిన వ్యక్తిగా పేర్కొంటున్నారు. ప్రయాణికుల సమక్షంలో పొడిచాడు. వారు పట్టుకుని పోలీసులకు అప్పగించారని శ్రీ మెహ్రా చెప్పారు.

పశ్చిమ రైల్వేలో కొందరు రైలు మార్గంపై ఆయుధ విధ్వంసక ప్రయత్నాలు జరిగాయని జనరల్ మేనేజర్ శ్రీ ఎ. కె. గుప్తా చెప్పారు.

నిజాయులయిన పనివారు ముందుగా తెలుసుకొని సరి చేశారన్నారు.

జనసంఘ్ నాయకుడు శ్రీ కచివాయ్ అరెస్టు

న్యూఢిల్లీ, మే 14 : రైల్వే సమ్మె పరిస్థితిపై ఆకాశవాణి వార్తాలను వక్రంగా చిత్రిస్తున్నదని నిరసనగా ఆకాశవాణిభవన్ వెలుపల జనసంఘం పార్లమెంటు సభ్యుడు శ్రీ హెచ్. సి. కచివాయ్ అరెస్టు అయారు. 15 మంది సమ్మె చేస్తున్న రైల్వే పనివారు కూడా అరెస్టు అయారు. మే 18 వరకు వారిని జాడిషియల్ నిర్బంధంలో ఉంచుతూ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు.

అరెస్టుకు ముందు ఆకాశవాణి వ్యతిరేక నినాదాలు చేస్తూ సమ్మెచేస్తున్న 200మంది రైల్వే సిబ్బంది ప్రదర్శన జరిపారు.

—:o:—

విశాఖజిల్లాలో మంచినీటి వసతికి రూ. 7.5 లక్షలు

విశాఖపట్నం, మే 14 : విశాఖపట్నం జిల్లాలో మంచినీటి సౌకర్యాలకోసం ప్రభుత్వం ఈ ఏడాది 7.5 లక్షల రూపాయలను విడుదల చేయగలదని సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి చెల్లడించారు.

శ్రీ శ్రీరామమూర్తి మే 9 వ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది దుర్భిక్ష నివారణ పథకాలకుగాను అసలు కేటాయింపును మించి 15 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. రహదారులు, నీటి పారుదల పథకాలకోసం 20 లక్షల రూపాయలను ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. విశాఖపట్నం జిల్లాలోని దాదాపు 600 గ్రామాలలో మంచినీటి కొరత వట్ల ఆయన ఆందోళన వెలిబుచ్చుతూ రిగ్గుల సంఖ్యను పెంచవలసిన అవసరం వున్నదని చెప్పారు.

పీలేటివాగులో లారీ బోల్తా

నత్తావలస, మే 14 : ఈ నెల 7వ తేదీ తెల్లవారుఝామున ఇక్కడకు 15కిలోమీటర్ల దూరంలోగల పీలేటివాగు వద్ద లారీ పంతెనుపై కొని 30 అడుగుల దిగువన ఉన్న వాగులో పడిపోయింది. ఈ లారీ పిడుగురాళ్ళ వైపు నుంచి కడపరాయితో వస్తున్నది. ఎదురు గుండావస్తున్న మోటారు సైకిలుకు దారి యివ్వడానికి లారీ డ్రయివరు ప్రయత్నించాడని ఆ సందర్భంలో ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. జిల్లా కలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ప్రభాకరరావు ప్రమాద స్థలానికి వెళ్ళి యంత్రాల సహాయంతో లారీని బయటకు తీయించగా డ్రయివరు, క్లీనరు, ఒక ప్రయాణికుని మృతదేహాలు బయటపడినాయి. మరొక ప్రయాణికుని కాళ్ళు రెండూ విరిగిపోయినవి. ఆ ప్రయాణికుడు గుంటూరు జనరల్ ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు.నత్తావలస పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. ఎస్. షరీఫ్ కేసును దర్యాప్తు చేస్తున్నారు. లారీ సొంతదారులు ఎవరూ యింతవరకు దాని కోసం రాలేదు. న్యూ.)

—:o:—

పటమట లారీ ప్రమాదంలో విద్యార్థి మృతి

విజయవాడ, మే 14 : పటమటజిల్లా పరిషత్ హైస్కూలు సమీపంలో 9వ తరగతి పరీక్షవ్రాసి వస్తున్న జీలకర్ర రమేష్‌బాబు అనే విద్యార్థి సైకిల్‌మీద వస్తూ లారీ ఢీకొని ప్రమాదంలో మరణించాడు. ఈ విద్యార్థి ఎనిమిదేళ్ల హరిజన కుటుంబానికి చెందినవాడు.

—:o:—

డాక్టర్ వి. ఆదిశేషుడు

విజయవాడ, మే 14 : విజయవాడ ముఖ్య క్షేత్ర వైద్యుడు డాక్టర్ వీరంకి ఆదిశేషుడు పారిస్‌లో జరిగే ప్రపంచ క్షేత్ర వైద్యసభలో పాల్గొనడానికి వెళ్ళారు.

—:o:—

బెంగుళూరు, మే 14 : శ్రీ ఎస్. డి. గోడ్‌కర్, కర్నాటక శాసన మండలి అధ్యక్షులుగా నిన్న సాయంకాలం పదవీ విరమణ చేశారు.

మే 15న తంతి తపాలా సిబ్బంది నిరశన దీక్ష

న్యూఢిల్లీ, మే 14: దేశంలో అన్ని ప్రాంతాలలో గల తంతి, తపాలా సిబ్బంది మే 15న నిధి నిర్వహణాలో వుంటూనే నిరాహారదీక్షకు జరుపుతారు. సమ్మె చేస్తున్న రైల్వే సిబ్బంది పట్ల సంఘీభావంగా వారు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.

బంగ్లాదేశ్‌కు భారత్ పరపతి

న్యూఢిల్లీ, మే 14: భారత బంగ్లాదేశ్‌ల మధ్య ప్రస్తుతం యిక్కడ ఉన్నత స్థాయి చర్చలు సాగుతున్నాయి. బంగ్లాదేశ్‌కు భారత్ పరపతి సౌకర్యం, సంయుక్తంగా సాగించే కార్యక్రమాలు చెక్కు నిర్దిష్టమైన పద్ధతులు చర్చల పర్యవసానంగా రూపొందగలవని భావిస్తున్నారు.

అల్జీర్స్‌లో జరిగిన నిబంధన రాజ్యాల సమావేశం నిర్ణయాల దృష్ట్యా ఉభయ దేశాల నార ఎగుమతుల రాబడులను సాధ్యమైనంత ఎక్కువ చేసుకునే విషయం ఉభయ దేశాల ప్రతినిధులు పరిశీలించినట్లు తెలుస్తున్నది.

సంయుక్తంగా సాగించే కార్యక్రమాలు బంగ్లాదేశ్‌కు పరపతి సమన్వయ పై సమీక్షలో మంచి ప్రగతి సాధించినట్లు అధికారికంగా పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌లో ఎరువుల కర్మాగారం స్పాంజ్ ఇనుం కర్మాగారం, సిమెంటు ఫ్యాక్టరీకి ముడి పదార్థాల సరఫరా విషయం సంయుక్త కార్యక్రమాల క్రింద పరిశీలించినట్లు తెలుస్తున్నది.

నిన్న చర్చలు మూడు వర్గాలుగా జరిపారు. జనసార వాణిజ్యం వగైరాలపై ఒకటి, నిగతా సంయుక్త కార్యక్రమాల రచన, బంగ్లాదేశ్ పరపతిలపై మంరికటి, అంతర్జాతీయ ఉపఖండం వ్యవహారాల పై వేరొకటి చర్చలు జరిపాయి.

పరిహద్దు వెంట దొంగ వ్యాపారం సాగకుండా అరికట్టే విషయం నేటి ఉదయం సమావేశంలో వాణిజ్య శాఖ అధికారులు చర్చిస్తారు.

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డా. కమాల్ హుస్సేన్‌లు అంతర్జాతీయ పరిస్థితిపై ఉపఖండం పరిణామాలపై మాట్లాడుకొన్నారు. ఉభయులు తమ విదేశ పర్యటనల గురించి కూడా తెలియజేసుకున్నారు.

చర్చలలో విదేశాంగమంత్రులు యిద్దరు సంతృప్తి చెందినారని అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ఉభయ దేశాల విదేశాంగ కార్యదర్శులు సీనియర్ ఉద్యోగులు చర్చలలో పాల్గొన్నారు.

